ప్రజాపక్షం
PRAJAPAKSHAM
స్తంభాద్రి భద్రాద్రి
శుక్రవారం | 28 | జూన్ | 2024
పేజీలు 8

## ‘తాలూకా’ల సంగతేంటి..?




### వాహనాలపై చిత్ర విచిత్ర ప్రయోగాలు

**ప్రజాపక్షం/ ఖమ్మం :** ఇటీవల కాలంలో వాహనాల నెంబర్ ప్లేట్లు చిత్ర విచిత్రంగా ఏర్పాటు చేయడం సినిమా హీరోల మొదలు పలువురి ఫోటోలు వేసి వాహనం నెంబరు వేయకుండా వదిలి వేయడం చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ ఎన్నికల తర్వాత కొన్ని విచిత్ర పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గెలిచిన పిఠాపురం ఇప్పుడు వార్తల్లోకి ఎక్కింది. ఆయన గెలవగానే తెలంగాణలో చాలా వాహనాలపై పిఠాపురం ఎంఎల్ఏ పవన్

మిగతా 2లో..

# ఇందిరమ్మ రాజ్యస్థాపనే ధ్యేయం






- ఆగస్టుకు ముందే రుణమాఫీ
- సీతారామ జలాలతో ఈ ప్రాంతం సస్యశ్యామలం
- కొత్తగూడెంను ఆదర్శంగా తీర్చిదిద్దుకుందాం
- రూ.128.48 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఉపముఖ్యమంత్రి భట్టి
- హాజరైన మంత్రులు తుమ్మల, కోమటిరెడ్డి, పొంగులేటి

**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** ప్రజా ఆకాంక్షలు, కోర్కెల మేరకు అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యాన్ని స్థాపించడమే ధ్యేయంగా ముందుకు సాగుతుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖమంత్రి మల్లు భటి విక్రమార్క అన్నారు. గురువారం కొత్తగూడెం నియోజకవర్గ కేంద్రంలో రూ.128.48 కోట్ల అభివృద్ధి పనులకు భట్టి మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, కోమరెడ్డి వెంకటరెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డితో కలిసి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పోస్టాఫీస్ సెంటర్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేశారు. అనంతరం కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అమృత్ పథకంలో భాగంగా రూ.124.48 కోట్ల మంచినీటి పథకం రూ.4 కోట్లతో రోడ్లు, డ్రైనేజీల పనుల భూమి పూజ పూర్తయ్యిందని, త్వరలో పనులు ప్రారంభించి పూర్తి చేయనున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో గడిచిన పదేళ్లలో ప్రజలు పెద్ద ఎత్తున దగా పడ్డారని, కానీ ఇందిరమ్మ రాజ్యంలో అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం జరుగుతుందని స్పష్టం చేశారు. ఎంఎల్ఏలు కూనంనేని సాంబశివరావు, కోరం కనకయ్య, రాందాస్ నాయక్, డా.తెల్లం వెంకట్రావు లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఎన్నికల సమయంలో ఏవైతే హామీలను ఇచ్చామో వాటిని తూచా తప్పకుండా పాటిస్తామని, ఆరు గ్యారెంటీలలో ఇప్పటికే ఐదు గ్యారెంటీలు అమలవుతున్నాయని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ రుణమాఫీ చేయదని, రైతు భరోసా ఇవ్వదని కొందరు పనిగట్టుకుని ప్రజలకు మాయమాటలు చెబుతున్నారని మండిపడ్డారు. ఆగస్టు 15 నాటికి

మిగతా 2లో..

## సాకారమవుతున్న దశాబ్దాల కల



- కాలువల్లోకి గోదారమ్మ పరుగులు
- సీతారామ ట్రయల్ రన్ సక్సెస్
- భూ తల్లిని ముద్దాడిన మంత్రి తుమ్మల

**ప్రజాపక్షం/ ఖమ్మం :** అనేక దశాబ్దాల కల, ఎన్నో సమరశీల పోరాటాలు గోదారమ్మ నీళ్ల కోసం ఎదురు చూసిన ఉమ్మడిజిల్లా భూ తల్లి ఎట్టకేలకు కల సహకారమయ్యే దశలో మొదటి అడుగు విజయవంతమైంది. గోదారమ్మ నీళ్లు కాలువల్లోకి పరుగులు పెట్టాయి. సీతారామ ప్రాజెక్టు మొదటి పంపు ట్రయల్ రన్ గురువారం విజయవంతమైంది. మోటార్ ఆన్ చేయగానే ఒక్కసారిగా గోదారి నీళ్లు పంపు హౌజ్ నుంచి కాలువల్లోకి ఎగిసిపడ్డాయి. అశ్వాపురం మండలం మొండికుంట గ్రామ పంచాయితీ

మిగతా 2లో..

## నేటి నుంచి సిపిఐ రాష్ట్ర స్థాయి సమావేశాలు




- 15 సంవత్సరాల తర్వాత ఖమ్మంలో..
- హాజరు కానున్న నారాయణ, అజీజ్ పాషా, చాడ, కూనంనేని
- ఏర్పాట్లు పూర్తి చేసిన జిల్లా సమితి

**ప్రజాపక్షం/ ఖమ్మం :** భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర స్థాయి సమావేశాలు శుక్రవారం ఖమ్మంలో ప్రారంభం కానున్నాయి. 15 ఏళ్ల తర్వాత జరుగుతున్న సమావేశాలకు ఖమ్మం జిల్లా సమితి అన్ని ఏర్పాట్లను పూర్తి చేసింది. 2009 నవంబరు 8, 9, 10 తేదీల్లో చివరి రాష్ట్ర స్థాయి సమితి సమావేశాలు జరిగాయి. ఆ తర్వాత మరల రాష్ట్ర సమితి సమావేశాలకు ఖమ్మం వేదిక కానుంది. 28 ఉదయం 10 గంటలకు రాష్ట్ర కార్యదర్శి వర్గ సమావేశం స్థానిక గిరి ప్రసాద్ భవన్‌లో ప్రారంభం కానుంది. కార్యదర్శి వర్గ సమావేశ అనంతరం కార్యవర్గ సమావేశం

మిగతా 2లో..

# ఇందిరమ్మ రాజ్యస్థాపనే ధ్యేయం








(మొదటిపేజీ తరువాయి)
రైతులకు రూ.2 లక్షల రుణ మాఫీ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారని, ఆరునూరైనా ఆగస్టు కంటే ముందే రుణమాఫీని అమలు చేసి తీరుతామన్నారు. విధి విధానాలు ఖరారైన మరుక్షణమే రైతుభరోసా డబ్బులు రైతుల ఖాతాల్లో జమచేస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాప్రభుత్వమని, ఇది కేవలం ప్రజల కోసమే పనిచేస్తుందని తెలిపారు. రూ.125 కోట్లతో అమృత్ పథకం కొత్తగూడెంలో అవసరం ఉందంటే గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం మిషన భగీరథ పేరుతో ఏం చేసిందన్నారు. కేసిఆర్ రూ.42000 కోట్లను ఖర్చుపెట్టిన చూపించి వేల కోట్లు దండుకున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో నీటి యద్దడి ఉందని, భువనగిరి, ఆలేరు, భద్రాద్రి కొత్తగూడెం లాంటి ప్రాంతాల్లో నీరు లేక ప్రజలు అల్లాడి పోతున్నారని, మొన్నటికి మొన్న ట్యాంకర్ల ద్వారా ప్రజలు నీటిని కొనుగోలు చేయాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. అనేక పథకాలు పేరుతో కేసిఆర్ రూ.70 లక్షల కోట్లు అప్పులు చేసి రాష్ట్రప్రజల నెత్తిన అప్పులు కుంపటి పెట్టారన్నారు. సీతారామ ప్రాజెక్టు పేరుతో అశ్వాపురం మండలంలో నిర్మిస్తున్న పథకం రూపురేఖలు మార్చి ప్రాజెక్టు నిర్మాణ వ్యయాన్ని అమాంతం పెంచేశారని, రూ.9 వేల కోట్లను ఖర్చు చేసిన గత పాలకులు ఒక్క ఎకరాకు కూడా నీరివ్వలేక పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే ఉమ్మడి కమ్మం జిల్లాతో పాటు నల్గొండ ఇతర జిల్లాల్లో భూములను గోదావరి జలాలు తడుపుతాయని, అయితే సీతారామ ప్రాజెక్టు ద్వారా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కొత్తగూడెం, ఇల్లెందు, పినపాక, అశ్వారావుపేట తదితర నియోజక వర్గాలకు పెద్దగా లాభం చేకూరడం లేదని స్థానిక శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు మా దృష్టికి తీసుకొచ్చారని, అసరరమైతే అదనపు కాల్వలు నిర్మించి కొత్తగూడెం న ఇయోజకవర్గంలోని ప్రతీ ఎకరాకు నీరందేలా కృషి చేస్తామని చెప్పారు. వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అశ్వాపురం వద్ద పంప్‌హౌస్ ఫేస్ 1కు ట్రైల్ రన్ నిర్వహించారని, ఈ సందర్భంగా ఆయన గోదావరి తల్లికి దండాలు పెట్టారని చెప్పారు. కొత్తగూడెం నియోజకవర్గాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, కొత్తగూడెం పాల్వంచను కలుపుతూ మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటు తమ దృష్టిలో ఉందని, దానిని పరిష్కరిస్తామని, బైపాస్ రోడ్లు కోసం అటవీ అనుమతులు తీసుకుని నిర్మాణాలు చేపడతామని, కొత్తగూడెం థర్మల్ విద్యుత్ ప్రాజెక్టు స్టేజ్ 1,2,3,4 లు మూతబడి ఉన్నాయని, నీళ్లు, బొగ్గుతో పాటు తదితర వనరులు అందుబాటులో ఉన్న మూలంగా సూపర్ క్రిటికల్ టెక్నాలజీ ద్వారా ప్రాంభించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. కొత్తగూడెం కేంద్రంగా ఐటి హబ్ ఏర్పాటు చేస్తామని, ఇందుకోసం సింగరేణి యాజమాన్యంతో చర్చలు జరపబోతున్నామని అన్నారు. పారిశ్రామిక ప్రాంతమైన కొత్తగూడెం నియోజకవర్గ ప్రాథమికఆవసరాలను తీరుస్తూ మానవ వనరులను అభివృద్ధి చేస్తూ ప్రజలకు సుపరిపాలన అందిస్తామని చెప్పారు.

**మంత్రి తుమ్మల...**
వ్యవసాయ, మార్కెటింగ్ శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ సుదీర్ఘ కాలం పాటు మంత్రిగా కొనసాగే అవకాశాన్ని ప్రజల తనకు కల్పించారని, తాను ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శంఖుస్థాపన చేసి ప్రారంభించానని తెలిపారు. సీతారామ ప్రాజెక్టు పంపుహౌస్ ఫెస్ 1ని ప్రారంభించామని,ప్రాజెక్టు నిర్మాణం కోసం భ భూములిచ్చిన రైతులకు కృతజ్ఞతలు తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా గోదావరి జలాలలో సశ్యశ్యామలంగా మారేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని తెలిపారు. విజయవాడ నుండి హైదరాబాద్ వరకు 6 లైన్ల జాతీయ రహదారి అనుమతులు వచ్చాయని, విజయవాడ నుండి జగ్దల్ పూర్ వరకు జాతీయ రహదారి పనులు ప్రారంభిస్తామని, కొత్తగూడెం నుండి వలిగొండ నేషలన్ హై వే పనులు త్వరలో ప్రారంభమవుతాయని చెప్పారు. కొంత ఆలస్యమైనప్పటికీ రైతు భరోసా డబ్బులు అర్హుల ఖాతాల్లో జమవుతాయని, ఎలాంటి భయాందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. వ్యవసాయం పరంగా కొత్తగూడెం జిల్లాను పరుగులు పెట్టిద్దామని, పామాయిల్ కు కేరాఫ్ అడ్రస్ కొత్తగూడెం గా మారుద్దామని, ఇందు కోసం జిల్లాలోని అధికారులంతా సమన్వయంతో మందుకు పోతూ అంతా కలిసికట్టుగా పనిచేద్దామని చెప్పారు.

**మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి...**
ఉమ్మడి ఖమ్మం జిల్లా పోరాటాల జిల్లా అని జిల్లా ఇంచార్జ్, రోడ్లు భవనాల శాఖామంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. భూమి పూజ చేసిన మంచినీటి పథకాన్ని ఆదారు నెలల్లో పూర్తి చేసి ప్రజల చెంతకు చేరుస్తామని చెప్పారు. విజయవాడ నుండి హైదరాబాద్ వరకు జాతీయ రహదారి పనులకు కేంద్ర ఉపరితల రవాణా మంత్రి నితిన్ ఘట్కారితో చర్చించి అనుమతులు తీసుకున్నామని, త్వరలో పనులు ప్రారంభమవుతాయని చెప్పారు. హైదరాబాద్ నుండి భద్రాచలం వరకు రూ.20200 కోట్లతో మరో జాతీయ రహదారి ఏర్పాటు చేస్తామని, దాని పలుకు కూడా త్వరలో ప్రారంభంకానున్నాయని తెలిపారు. ఇందిరమ్మ, ఇల్లు, రేషన్ కార్డులు, రైతు రుణమాఫీ, రైతు భరసా అర్హుల దరి చేరుతాయని, ప్రభుత్వాన్ని అప్రతిష్ట పాలు చేసేందుకు కొందరు తప్పుడు ప్రచారాలు మొదలు పెట్టారని, దానిని ప్రజలు నమ్మొద్దన్నారు.

**మంత్రి పొంగులేటి...**
రీ డిజైన్ పేరుతో గత పాలకులు సీతారామ పేరు మార్చి వ్యయం పెంచేశారని, రూ.9 వేల కోట్లు వెచ్చించి బూడదలో పోసిన పన్నీరులా చేశారమని పంచాయితీరాజ్, సమాచార శాఖా మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మాయమాటలతో ప్రజలను పదేళ్ల పాటు మోసం చేసిన బిఆర్ఎస్‌కు ప్రజలు సరైన గుణపాఠం చెప్పారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉందని, రాష్టలోని ప్రతీ ఒక్కరికీ ఇందిరమ్మ రాజ్య ఫలాలు అందుతాయని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు సంసిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌సి తీన్మార్ మల్లన్న, జిల్లా పరిషత్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్ రావు, మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, మాజీ ఎంఎల్‌సి బాలసాని లక్ష్మీనారాయణ, కొత్వాల శ్రీనివాస్, మున్సిపల్ కమీషనర్ శేషాంజన్ స్వామి, ఇంజనీర్లు రవికుమార్, రాము, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె సాబీర్ పషా, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నేటి నుంచి సిపిఐ రాష్ట్ర స్థాయి సమావేశాలు






(మొదటిపేజీ తరువాయి)
జరుగుతుంది. 29, 30 తేదీలలో రాష్ట్ర సమితి సమావేశాలు ఆర్ఆర్ఆర్ ఫంక్షన్ హాల్‌లో జరగనున్నాయి. ఈ సమావేశాలకు ముఖ్య అతిథిగా సిపిఐ జాతీయ కార్యదర్శి కె. నారాయణ, జాతీయ కార్యవర్గ సభ్యులు అజీజ్ పాషా, చాడ వెంకటరెడ్డి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు హాజరు కానున్నారు. సమావేశానికి సంబంధించి జిల్లా కమిటీ అన్ని ఏర్పాట్లను పూర్తి చేసింది. నాయకులకు స్వాగత ఫ్లెక్సీలను ఏర్పాటు చేయడంతో పాటు వివిధ జిల్లాల నుంచి వచ్చే రాష్ట్ర సమితి సభ్యులకు ప్రత్యేక వసతులు ఏర్పాటు చేశారు. మూడు రోజుల పాటు జరిగే ఈ సమావేశాల్లో గత కార్యక్రమాలను సమీక్షించుకుని భవిష్యత్ కార్యాచరణను ఈ సమావేశాల్లో రూపొందించనున్నారు. ముఖ్యంగా పార్టీ విస్తరణ ప్రచార ఆందోళనల పై దృష్టి సారించనున్నారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు అతిపెద్ద ఆదాయ వనరుగా తలమానికంగా ఉన్న సింగరేణిని ప్రైవేటు పరం చేయాలనే ఆలోచనతో బొగ్గు బ్లాకుల వేలం పాటను సిపిఐ పూర్తిగా నిరసిస్తుంది. జూన్ ఐదు నుంచి చేపట్టనున్న ఆందోళనలకు కార్యకర్తలను సన్నద్ధం చేయడంతో పాటు ఆందోళనకు ఒక ప్రణాళికను ఈ సమావేశంలో నిర్ణయించనున్నారు. దేశంలో పెరుగుతున్న మతోన్మాద చర్యలు బిజెపి వైఖరి ని చర్చించి ప్రజా చైతన్యం కోసం కార్యక్రమాలను రూపొందించే అవకాశం ఉంది. అట్టడుగు వర్గాలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అధిగమించేందుకు ప్రతి సమస్యను పాలకుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేసే మార్గంలో అనుసరించాల్సిన వ్యూహాలను ఈ సమావేశంలో చర్చించే అవకాశం ఉంది. పార్టీ నిర్మాణం, విస్తృతి పైన ప్రత్యేక దృష్టి సారించనున్నారు. మారిన కాల మాన ఆర్థిక రాజకీయ పరిస్థితులకు అనుగుణంగా పార్టీ నిర్మాణాన్ని రూపు దిద్దేందుకు విస్తృత స్థాయిలో చర్చ జరిగే అవకాశం ఉంది. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాగం హేమంతరావు, జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, రాష్ట్ర నాయకులు మహ్మద్ మౌలానా, దండి సురేష్ తదితరుల నేతృత్వంలో ఏర్పాట్లను పూర్తి చేశారు. సమావేశాలు జరిగే సిపిఐ కార్యాలయం, ఆర్ఆర్ఆర్ ఫంక్షన్ హాల్ వరకు ఎర్ర జెండాలు, తోరణాలతో అలంకరించారు.

# 'తాలూకా'ల సంగతేంటి..?

(మొదటిపేజీ తరువాయి)
కళ్యాణ్ 'తాలూకా' అంటూ అందంగా అక్షరాలను రాయించుకుని తిరుగుతున్నారు. దీని వల్ల పోలీసుల తనిఖీలు తక్కువగా ఉంటాయని, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి సంబంధికులని వదిలేస్తారన్న ఆలోచనలతోనే ఇలా రాయిస్తున్నారన్న చర్చ సాగుతుంది. కనీసం పవన్ కళ్యాణ్‌తో పరిచయం లేని, నేరుగా చూడని చాలా మంది వాహనాలపై ఇలా రాయించుకుని తిరుగుతుండడం గమనార్హం. ఇది చూసిన కొంత మంది తెలంగాణలోని పలువురి మంత్రుల 'తాలూకా' అంటూ వారి వారి బొమ్మలను వాహనాలపై వేసుకుని తిరుగుతున్నారు. ఈ పరిణామాలు సంఘ వ్యతిరేక శక్తులకు కూడా దోహదపడే అవకాశం ఉంది. పోలీసులు ఫలానా వారి తాలూకా అనగానే వదిలివేయకుండా క్షుణ్ణంగా పరిశీలించాలని ప్రజలు కోరుతున్నారు.

# సాకారమవుతున్న దశాబ్దాల కల



(మొదటిపేజీ తరువాయి)
భీముని గుండం కొత్తూరు (బిజి కొత్తూరు) వద్ద ఏర్పాటు చేసిన మోటర్లలో మొదటి మోటార్‌ను ఆన్ చేసి నీళ్లను వదిలారు. బుధవారం అర్ధరాత్రి దాటిన తర్వాత ట్రయల్ రన్ నిర్వహించారు. ట్రయల్ రన్ సక్సెస్ కావడంతో ఉమ్మడి ఖమ్మంజిల్లా అధికారులు, ప్రజాప్రతినిధుల్లో ఆనందం ఉప్పొంగింది. దుమ్ముగూడెం వద్ద ఎత్తిపోతల పథకాన్ని ఏర్పాటు చేసి ఉమ్మడి ఖమ్మంజిల్లాకు సాగునీటిని అందించాలన్నది దశాబ్దాల కల. దుమ్ముగూడెం వద్ద ప్రాజెక్టును నిర్మించాలని భారత కమ్యూనిస్టు పార్టీ దుమ్ముగూడెం సాధన కోసం అనేక దశాబ్దాల పాటు పోరాడింది. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు దుమ్ముగూడెంకు శంకుస్థాపన చేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తదనంతర పరిణామాల నేపథ్యంలో సీతారామ పేరుతో ఎత్తిపోతల పథకాన్ని ఏర్పాటు చేశారు. అశ్వాపురం మండం దుమ్మొగూడెం ఆనకట్ట సమీపంలో కుమ్మరిగూడెం నుంచి గ్రావిటి ద్వారా గోదావరి జలాలను నాలుగు కిలో మీటర్ల దూరంలోని బిజి కొత్తూరుకు తరలించారు. బిజి కొత్తూరు వద్ద పంపు హౌజ్‌ను ఏర్పాటు చేసి అక్కడి నుంచి నీటిని ఎత్తిపోసేందుకు ఒక్కొక్కటి 250 హెచ్‌పి గల ఆరు మోటార్లను ఏర్పాటు చేశారు. తొలి మోటార్‌ను ఆన్‌చేసి ట్రయల్ రన్ నిర్వహించారు. ఈ ఏడాది సీతారామ ద్వారా తొలి దశలో 1.50 లక్షల ఎకరాలకు సాగునీటిని అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ట్రయల్ రన్ విజయవంతమైన విషయం తెలియగానే రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు బిజి కొత్తూరుకు చేరుకుని ఎత్తిపోతల పథకాన్ని పరిశీలించారు. గోదావరి నీళ్లు కాలువలోకి ఎగిసి పడుతున్న సమయంలో ఆయన గోదావరి జలాలకు నమస్కరించి అక్కడి భూ తల్లిని ముద్దాడారు. ఈ సందర్భంగా తుమ్మల మాట్లాడుతూ అనేక దశాబ్దాల ఉమ్మడి ఖమ్మంజిల్లా ప్రజల కల అతి త్వరలో నెరవేరబోతుందని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. గోదావరి జలాలను సాగు భూములకు అందించాలనేది అనేక దశాబ్దాలుగా సాగుతున్న వ్యవహారమని సీతారామ రూపంలో విజయవంతమైందని ఆయన తెలిపారు. ట్రయల్ రన్ విజయవంతమైన సందర్భంగా రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె సాబీర్ పాషా తదితరులు బిజి కొత్తూరు పంపు హౌజ్‌ను పరిశీలించారు.

# మైనర్లు వాహనాలు డ్రైవింగ్ చేయవద్దు



## అవగాహన సదస్సులో ట్రాఫిక్ ఏసిపి

**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ట్రాఫిక్, రోడ్డు నిబంధనలు తెలియని మైనర్లు వాహనాలు డ్రైవింగ్ చేయవద్దని ఖమ్మం ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాసులు తెలిపారు. ఖమ్మం నగరంలో మైనర్ డ్రైవింగ్ లపై ప్రత్యేక దృష్టి సారించి ట్రాఫిక్ పోలీసులు చేపట్టిన తనిఖీల్లో అధిక సంఖ్యలో మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడుతున్నారు. ఈ నేపథ్యంలో సిపి సునీల్ దత్ ఆదేశాల మేరకు గురువారం ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలోని రిక్కాబజార్ పాఠశాల విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలు, మోటార్ వాహన చట్టాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఏసిపి మాట్లాడుతూ కారణం లేని మరణం ఒక రోడ్డు ప్రమాదమేనని రోడ్డు ప్రమాదంలో ఏదైనా జరగరాని సంఘటన జరిగితే ఆ కుటుంబం జీవితాంతం బాధపడాల్సి వస్తుందని తెలిపారు. రోడ్డు ప్రమాదాల ద్వారా తమ పిల్లలను దూరం చేసుకోవడం కుటుంబ సభ్యులకు, తల్లిదండ్రులకు తీరని లోటన్నారు. మైనర్లకు వాహనాలు ఇచ్చి వారిని ప్రోత్సహించవద్దని తల్లిదండ్రులు, వాహన యజమానులకు సూచించారు. మైనర్ డ్రైవింగ్, రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనల గురించి పాఠశాలల విద్యార్థులకు రోడ్డు సేఫ్టీ ఎడ్యుకేషన్ క్లాసెస్ కార్యక్రమం ద్వారా విద్యార్థి దశ నుంచే అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. మైనర్లు తెలిసి తెలియని డ్రైవింగ్‌తో జరుగుతున్న ప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని మైనర్ డ్రైవింగ్ లపై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామన్నారు. వాహనం నడుపుతూ మైనర్లు పట్టుబడితే డ్రైవింగ్ చేస్తున్న వారితో పాటు వాహనాలు ఇస్తూ ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులు, వాహన యజమానులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో సిఐ మోహన్‌బాబు, ఎస్ఐలు రవి, సాగర్ పాల్గొన్నారు.

# ఆదాయ పన్ను పరిమితిని పెంచాలని కేంద్ర మంత్రికి వినతి



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు ఆదాయ పన్ను పరిమితిని పెంచాలని కోరుతూ తెలంగాణ ఉద్యోగుల జేఏసి ఆధ్వర్యంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. గురువారం ఢిల్లీలోని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ నివాసంలో మారం జగదీష్, ఏలూరి శ్రీనివాసరావు ల ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యోగుల జేఏసి తరుపున వినతి పత్రం సమర్పించారు. ఆదాయపన్ను పరిమితిని పెంచాలని, కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని దేశ వ్యాప్తంగా అమలు చేయాలని కోరారు. వీటితో పాటు ఉద్యోగులకు సంబంధించి పలు సమస్యలను మంత్రికి వివరించారు.ఈ కార్యక్రమంలో టిఎన్‌జీవో రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కె. లక్ష్మణ్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కస్తూరి వెంకటేశ్వర్లు, ముత్యాల సత్యనారాయణ గౌడ్, టిజీవో నాయకులు రామారావు, నరహరి, బిటిఎన్‌జీవో నేతలు ప్రభాకర్‌రెడ్డి, మల్లారెడ్డి, శ్రీనివాస్, రఘునందన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# నీట్ లీకేజీపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించండి

**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** దేశ వ్యాప్తంగా ప్రకంపనాలు సృష్టించిన నీట్ పేపర్ లీకేజీ పై సుప్రీం కోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని, ఎన్‌టిఏ ను రద్దు చేయాలని డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ బషీరుద్దీన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఖమ్మం ఖానాపురం హవేలీలోని సత్తెనపల్లి రామకృష్ణ భవనంలో డివైఎఫ్ఐ రఘునాథపాలెం మండల విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ పేపర్ లీక్ కావడం వల్ల 24 లక్షల మంది విద్యార్థులు, తల్లిదండ్రులు భయాందోళనలో ఉన్నారన్నారు. పార్లమెంటు సమావేశాల్లో మోడీ నీట్ స్కామ్ పై స్పందించకపోవడం దారుణమన్నారు. సుప్రీం కోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని, ఎన్‌టిఏ ను తక్షణమే రద్దు చేయాలన్నారు. డివైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు చింతల రమేష్ మాట్లాడుతూ డ్రగ్స్ మాఫియా పై యువత తిరగబడాలని జిల్లా వ్యాప్తంగా డ్రగ్స్ నిర్మూలన పై అవగాహన




సదస్సులు నిర్వహించడం జరుగుతుందన్నారు. యువజన సమస్యలపై డివైఎఫ్ఐ సర్వేలు జరుగుతున్నాయని యువత అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు కూరపాటి శ్రీనివాస్, నాయకులు రావులపాటి నాగరాజు, మండల అధ్యక్ష, కార్యదర్శులు షేక్ షరీఫ్, నరేష్, ఇమాం, అబ్దుల్ , ఝాన్సీ, రాహుల్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# నాటే ప్రతి మొక్కను సంరక్షించాలి



**ప్రజాపక్షం-నేలకొండపల్లి :** పంచాయతీలలో నాటే ప్రతీ మొక్క ను సంరక్షించాలని నేలకొండపల్లి ఎంపీడీఓ యం. యర్రయ్య సూచించారు. మండలం లోని ఆచార్లగూడెం, బైరవునిపల్లి గ్రామాలలో నర్సరీలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...వానలు పడుతున్నందున్న నర్సరీలో మొక్కల పట్ల అప్రమతంగా ఉండాలని అన్నారు. నర్సరీ నుంచి వెళ్లే ప్రతీ మొక్క కు లెక్క ఉంటుందని అన్నారు. మొక్కల పెంపకం పట్ల నిర్లక్ష్యం చేయవద్ధని సూచించారు. అనంతరం అమ్మ ఆదర్శ పాఠశాలలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. పనులు యుద్ధ ప్రాతిపధిక ను పూర్తి చేయాలని సూచించారు. సీజనల్ వ్యాధులు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పారిశుధ్య పనులు పట్ల అప్రమతంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పంచాయతీ కార్యదర్శులు బైరం దినేష్‌కుమార్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలి



## - ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి

**ప్రజాపక్షం/ మధిర :** ప్రభుత్వం విద్యారంగానికి ప్రత్యేక ప్రాధాన్యత నిచ్చి అంతరాలు లేని విద్య అందిరికి అందించాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి కోరారు. గురువారం స్థానిక రెడ్డి ఫంక్షన్ హాల్‌లో టిఎస్‌యుటిఎఫ్ మధిర డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో రాయపట్నం నందు హెచ్ఎంగా విధులు నిర్వహించిన కస్తూరిభాయి పదవీ విరమణ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కస్తూరిభాయి సేవలను కొనియాడారు. చదువు ద్వారా సమాజంలో మార్పు వస్తుందని, అంతరాలు తొలగిపోతాయని, ప్రభుత్వ బడులను కాపాడుకోవాలని తెలిపారు. విద్య ర్యాంకుల కోసం కాదని మంచి సమాజాన్ని నిర్మించేందుకని, అందరూ ఒక దగ్గర చదువుకోవాలని, చదువులో అంతరాలు పోవాలని ఆకాంక్షించారు. కస్తూరిభాయి 35సంవత్సరాల పాటు అనేక వందల మంది విద్యార్థులను తీర్చిదిద్దారని, వీరిని స్ఫూర్తిగా తీసుకుని పనిచేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. ప్రభుత్వ బడుల్లో కేజి తరగతులు ప్రారంభించాలని, సర్వీస్ పర్సన్స్‌ను నియమించాలని, మిగిలిన ఖాళీలకు పదోన్నతులు నిర్వహించాలని, పెండింగ్ బిల్లులు చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. ముందుగా కస్తూరిభాయిని పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు చావా దుర్గాభవాని, జిల్లా ప్రధాన కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు, వల్లంకొండ రాంబాబు, ఆంజనేయులు, వీరబాబు, నాగేశ్వరరావు, మీరాఖాన్, సాంబయ్య, రమాదేవి, అరుణ, ఎంఇఓ వై.ప్రభాకర్, వినోదరావు, వీరయ్య, నాగరాజు, కోటేశ్వరరావు, ప్రీతం, రామకృష్ణ, పొన్నం వెంకటేశ్వరరావు, శీలం నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ నాయకులపై లాఠీ చార్జీ దురదృష్టకరం




**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** నీట్ పరీక్ష పత్రాలు లీక్ కు మోదీ ప్రభుత్వం కారణమని ఢిల్లీలో యూత్ కాంగ్రెస్ అధ్వర్యంలో గురువారం నిరసన కార్యక్రమం చేపట్టారు. నేలకొండపల్లికి చెందిన జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజిని పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. మోడీ ప్రభుత్వం తీరును నిరసిస్తూ చేపట్టిన ఆందోళనకారుల పై లాఠీ చార్జీ చేయటం సిగ్గుచేటు అన్నారు. పార్లమెంట్ ముట్టడి ని అడ్డుకోవటం సరికాదని అన్నారు. కేంద్రం విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతుందని అన్నారు. కేంద్రం తీరు మార్చుకోకపోతే ప్రత్యక్ష ఆందోళన చేస్తామని హెచ్చరించారు. విద్యార్ధులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన తీవ్రతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పమ్మి ఆశోక్ తదిరులు పాల్గొన్నారు.

# న్యాయవాదులకు రేపు అవగాహన సదస్సు

**ప్రజాపక్షం/ ఖమ్మం లీగల్ :** ఐఏఎల్ ఆధ్వర్యంలో శనివారం న్యాయవాదులకు అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు ఐఏఎల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎస్‌కె లతీఫ్, ఓరుగంటి శేషగిరి రావు లు తెలిపారు. ఖమ్మం గట్టయ్య సెంటర్ సమీపంలో గల డిపిఆర్‌సి భవనంలో కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నూతన చట్టాలపై అవగాహన కల్పించనున్నామన్నారు. సీనియర్ న్యాయవాది గంటా విద్యాసాగర్ రెడ్డి తరగతులను బోధిస్తారని న్యాయవాదులు ప్రత్యేకించి యువ న్యాయవాదులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని లతీఫ్, శేషగిరి రావు లు కోరారు.

# తూము ప్రకాశరావు జీవితం ఆదర్శం

**ప్రజాపక్షం/ బోనకల్ :** బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పోరాడి తన సర్వస్వాన్ని పేదల కోసం అంకితం చేసిన అమరజీవి తూము ప్రకాశరావు జీవితాన్ని నేటి యువత అధ్యయనం చేసి అనుసరించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తోట రామాంజనేయులు పిలుపునిచ్చారు. కలకోట, రాయన్నపేట గ్రామాల్లో సిపిఐ సీనియర్ నాయకులు అమరజీవి తూము ప్రకాశ్‌రావు 41వ వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు ఆయన హాజరై ప్రసంగించారు. తొలుత రాయన్నపేట గ్రామంలో తూము ప్రకాశ్‌రావు భవన్ నందు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కలకోటలో ఆయన స్థూపం వద్ద ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సభలో ఆయన మాట్లాడుతూ బోనకల్ మండలంలోని అనేక గ్రామాల్లో భూపోరాటంలో పాల్గొని వందలాది ఎకరాలను పేదలకు పంచిన చరిత్ర ప్రకాశ్‌రావుకి ఉందన్నారు. అలాగే ఈ ప్రాంత అభివృద్ధికి కీలక పాత్ర పోషించారని ఆయన గుర్తు చేశారు. ఆయన చరిత్రను నేటి యువత అధ్యయనం చేసి ఆయన మార్గంలో నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రకాశ్‌రావు సతీమణి, మాజీ సర్పంచ్ తూము సుశీలమ్మ, బత్తినేని చారిటుబల్ ట్రస్టు చైర్మన్ బత్తినేని నాగ ప్రసాదరావు, సభ్యులు నీరజ, సిపిఐ బోనకల్ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, జిల్లా సమితి సభ్యులు తూము రోషన్‌కుమార్, బొమ్మనేని హన్మంతరావు, మరీదు ఈశ్వరమ్మ, తోటపల్లి ఆనందరావు, వీరభద్రం, మాతంగి శ్రీనివాసరావు, ఎఐఎస్‌ఎఫ్‌నాయకులు యంగల ఉజ్వలచరణ్ పాల్గొన్నారు.



# విద్యుత్ కనెక్షన్‌ను పునరుద్దరించండి

**ప్రజాపక్షం/ ఖమ్మం లీగల్ :** విద్యుత్ బిల్లు చెల్లించినప్పటికీ విద్యుత్ సరఫరా నిలిపివేయడంతో న్యాయస్థానాన్ని ఆశ్రయించగా విద్యుత్ సరఫరా పునరుద్దరించడంతో పాటు పరిహారం చెల్లించాలని వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ ఛైర్మన్ వి. లలిత, సభ్యురాలు ఎ. మాధవిలత తీర్పు నిచ్చారు. వివరాల్లోకి వెళితే.. ఖమ్మం నగరం దోరేపల్లి పుల్లయ్య నగర్‌కు చెందిన కైలాసపు ఉపేంద్రమ్మ, కమలమ్మ లు 2014లో విద్యుత్ కనెక్షన్ తీసుకున్నారు. వారు విద్యుత్ బిల్లును చెల్లిస్తున్నప్పటికీ సమాచారం ఇవ్వకుండా విద్యుత్ సరఫరాను నిలిపివేయడంతో వారు స్థానిక విద్యుత్ అధికారులను ఆశ్రయించారు. ఫిర్యాదు చేసినా వారు పట్టించుకోకపోవడంతో వివాదాల పరిష్కార కమిషన్‌ను ఆశ్రయించారు. ఈ కేసును పరిశీలించిన కమిషన్ విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం కారణంగానే సరఫరా నిలిపివేశారని ఫిర్యాదు దారులకు విద్యుత్ అధికారులు రూ. 15వేల పరిహారం చెల్లించాలని కోర్టు ఖర్చుల నిమిత్తం మరో ఐదు వేల రూపాయలు చెల్లించి విద్యుత్ సర్వీసును పునరుద్దరించాలని తీర్పునిచ్చారు. ఫిర్యాదుదారుల తరుపున కొప్పుల రవికుమార్ వాదించారు.

# జిల్లా అభివృద్ధికి సహకరించండి

-పారిశ్రామిక పురోభివృద్ధికి తోడ్పాటునందించండి
-కొత్తగూడెం ఎంఎల్‌ఎ కూనంనేని



**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** భద్రాద్రి కొత్తగూడెం ఎంతో చైతన్య వంతమైన జిల్లా అని, ఈ జిల్లాని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కృషి చేసి సహకరించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్‌ఏ కూనంనేని సాంబశివరావు అన్నారు. కొత్తగూడెంలో రూ.128.48 కోట్ల అభివృద్ధి పనులకు భూమి పూజ చేసేందుకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తో కలిసి మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన సభలో కూనంనేని మాట్లాడుతూ గత పాలకుల చేతిలో ఘోరంగా దెబ్బతిన్న ప్రజలు ఎన్నో ఆశలతో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏరికోరి తెచ్చుకున్నారని, ఈ ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలు కోర్కెల మేరకు పనిచేయాలని కోరారు. జిల్లా అన్ని రంగాల్లో పూర్తిగా అభివృద్ధి పథంలో నడవాలంటే ప్రభుత్వం చొరవ చూపి ఎక్కువ మొత్తంలో నిధులు కేటాయించాల్సిన వసరం ఉందన్నారు. కొత్తగూడెం పాల్వంచ మున్సిపాలిటీలను కలుపుతు కార్పేరేషన్ ఏర్పాటు చేయాలని, ఇలా చేయడం ద్వారా ప్రజలు మేలు చేకూరడంతో పాటు ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని చెప్పారు. పాల్వంచ కేంద్రంలో 800 మె.వాట్ల విద్యుత్ ఉత్పత్తిని ఏర్పాటు చేయాలని, కొత్తగూడెం, పాల్వంచలలో నెలకొన్న సర్వే నెంబర్ల సమస్యకు పరిష్కారం చూపాలని, సీతారామ ప్రాజెక్టు ద్వారా భద్రాద్రి కొత్తగూడెంకు ఎలాంటి ఉపయోగం లేదని, దీనిని ఇరిగేషన్ మంత్రికి కూడా వివరించామని, ఆ ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలలు ఈ జిల్లాలోని భూములను కూడా తడిపేందుకు ప్రత్యేక ప్రణాళిక ఏర్పాటు చేయాలని, దీనిపై తమకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హామీ ఇచ్చారని చెప్పారు. అదే విధంగా సింగరేణి బొగ్గు గనులు, అనేక పరిశ్రమలు ఉన్న ఈ జిల్లాలో ఐటి హబ్ ఆవసరం ఎంతైనా ఉందని, దీనిని దృష్టిలో పెట్టుకోవాలని, ఐటి హాబ్ ఏర్పాటుకు సింగరేణితో చర్చిస్తే సమస్య తీరుతుందని తెలిపారు. ఏళ్ల తరబడి రోడ్ల సమస్యలు తీరడం లేదని, బైపాస్ రోడ్లు ఏర్పాటు చేయం ద్వారా పట్టణంలో ట్రాఫిక్ సమస్య తీరుతుందని, ప్రస్తుతం చిన్నపాటి ట్రాఫిక్ సమస్య తలెత్తినా గంటలకొద్దీ వాహనాలు నిలిచిపోతున్నాయని, వేదికపై ఉన్న ఉప ముఖ్యమంత్రి భట్టి, ఆర్‌అండ్‌బి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి దృష్టి సారించాలన్నారు. జిల్లాలో ప్రజలకు కావాల్సిన మౌళిక సదుపాయాల కల్పనకు కృషి చేయాలని, మానవ వనరుల అభివృద్ధికి పాటుపడాలని కోరారు. దీంతో స్పందించిన భట్టి అన్ని విధాలుగా, అన్నిరంగాల్లో ఈ జిల్లా ముందంజలో ఉండే విధంగా కృషి చేయనున్నట్లు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌ఏలు డా.తెల్లం వెంకట్రావు, కోరం కనకయ్య, రాందాస్ నాయక్, జిల్లాపరిషత్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాస్, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె సాబీర్ పాషా, మాజీ ఎంఎల్‌సి బాలసాని లక్ష్మీనారాయణ, పలువురు స్థానిక సంస్థల ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామస్థాయి నుండి పార్టీని బలోపేతం చేయాలి

సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి. అయోధ్య



**ప్రజాపక్షం/ఖమ్మం :** గ్రామస్థాయి నుండి పార్టీ బలోపేతం కు కృషి చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.అయోధ్య డిమాండ్ చేశారు. గురువారం సిపిఐ కార్యాలయంలో మండల, పట్టణ కార్యవర్గ సమావేశం ఎడారి రమేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో వారు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ పినపాక నియోజకవర్గంలో గ్రామాల అభివృద్ధి లో సిపిఐ పాత్ర మరువలేనిదని, మణుగూరు మండల అభివృద్ధిలో సిపిఐ ఎనలేని సేవ చేసిందని, గ్రామ గ్రామాన విద్యుత్తు రహదారి, రోడ్ల విస్తరణ, స్కూల్స్, భవనాలు ఇలా ఒకటేమిటి అనేక రకాల కార్యక్రమాలు నిర్వహించామన్నారు. రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో గ్రామస్థాయి నుండి పార్టీ బలోపేతంకు కృషి చేయాలని, శాఖా సమావేశాలు ఏర్పాటు చేయాలని, దీనికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సరెడ్డి పుల్లారెడ్డి, మున్నా లక్ష్మి కుమారి, ఏఐటియూసి జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ లక్ష్మీనారాయణ, సిపిఐ మణుగూరు మండల కార్యదర్శి జంగం మోహన్ రావు, పట్టణ కార్యదర్శి దుర్గ్యల సుధాకర్, నాయకులు ఎస్కే సర్వర్, ఎస్వీ నాయుడు, మాజీ ఎంపీపీ ఎడారి రమేష్, ఎంపీటీసీ కామిశెట్టి రామారావు, పాయం లక్ష్మయ్య, మంగి వీరయ్య, గోపిశెట్టి శివయ్య,రామ్ నర్సయ్య, సొందే కుటుంబరావు, ఎల్‌కె. రాఘవులు, తోట రమేష్, జక్కుల రాజ బాబు, జి. వెంకటేశ్వర్లు, ఆదర్ల రాములు, కన్నెబోయిన ప్రసాద్, వజ్జా వెంకటేశ్వర్లు, కనితి సత్యం, నరేష్ తదిరులు పాల్గొన్నారు.

# పద్మశ్రీ రామచంద్రయ్య మృతి తీరని లోటు

-రాములమ్మ మరణం బాధాకరం
-మంత్రి పొంగులేటి



**ప్రజాపక్షం/భద్రాచలం :** జానపద కళాకారుడు, పద్మశ్రీ రామచంద్రయ్య మృతి తీరని లోటని రాష్ట్ర పంచాయితీరాజ్, సమాచార శాఖా మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఈ మధ్య కాలంలో మృతి చెందిన రామచంద్రయ్య కుటుంబాన్ని మంత్రి గురువారం పరామర్శించి కుటుంబానికి సానుభూతి, సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాంప్రదాయ జనాపద కళాకారున్ని ఈ రాష్ట్రం కోల్పోయిందని, కళారూపాన్ని ప్రదర్శించి ఇలవేల్పు దీవెనలు పొందేవాడని అన్నారు. ఆయన వారసత్వాన్ని కొనసాగించే వారు లేకపోవడం బాధాకరమన్నారు. ప్రభుత్వ పరంగా రామచంద్రయ్యకు రావాల్సిన ఆర్థిక సహాయాన్ని కుటుంబానికి అందించేందుకు కృషి చేస్తామని మంత్రి చెప్పారు. ఇటీవల పినపాక ఎంఎల్‌ఏ పాయం వెంకటేశ్వర్లు మాతృమూర్తి మృతి చెందడంతో ఆయన స్వగృహానికి చేరుకుని పరామర్శించారు. రాములమ్మ లేని లోటు కుటుంబానికి తీరనిదని, ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఎంఎల్‌సి తీన్మార్ మల్లన్న, భద్రాచలం, ఇల్లెందు, వైరా ఎంఎల్‌ఏలు తెల్లం వెంకట్రావు, కోరం కనకయ్య, రామ్‌దాస్ నాయక్, కొత్తగూడెం జిల్లా పరిషత్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె సాబీర్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# పంగిడి చెరువు భూమిని పరిశీలించిన అధికారులు

**ప్రజాపక్షం/కల్లూరుః** కల్లూరు మండల పరిధిలోని లక్ష్మీపురం పరిధిలో ఉన్న పంగిడి చెరువు భూములను గురువారం రెవెన్యూ మరియు జలవరుల శాఖ అధికారులు పరిశీలించారు. పంగిడి చెరువు ఆయకట్టు భూములు ఆక్రమణ గురవుతుందని సమాచారంతో తాసిల్దార్ పులి సాంబశివుడు జలవనుల శాఖ డి ఈ రాజారత్నాకర్ లు పరిశీలించారు .ఈ భూమి రెవెన్యూ మరియు జలవనురుల శాఖకు సంబంధించినది కాదని నిర్ధారణ కావడంతో అధికారులు వెనుతిరి గారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఆర్ ఐ అన్వర్ జల వనరుల శాఖ సిబ్బంది తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# గ్రామ పంచాయితీ కార్యదర్శిపై విచారణ



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** రఘునాథపాలెం మండల పరిధిలోని పాపటపల్లి గ్రామ పంచాయితీ కార్యదర్శి మిట్టపల్లి వెంకటరమణ పై గురువారం విచారణ నిర్వహించారు. జిల్లా పంచాయితీ అధికారి ఆదేశాల మేరకు ఎంపివో కె. శ్రీనివాసరెడ్డి పంచాయితీ కార్యాలయంలో విచారణ నిర్వహించారు. బాధితుల నుండి వ్రాత పూర్వకంగా వాంగ్మూలాలను స్వీకరించారు. ఏ పనికి ఎవరెవరి వద్ద ఎంత వసూలు చేశారు అనే దానిపై బాధితుల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. వెంకటరమణ వ్యవహార తీరుపై గతంలో మీడియాలో పలు కథనాలు రావడమే గాక గ్రామస్తులు గ్రామ పంచాయితీ కార్యదర్శి అవినీతికి సంబంధించి జిల్లా కలెక్టర్, జిల్లా పంచాయితీ అధికారికి కూడా ఫిర్యాదు చేశారు. విచారణ నివేదికను ఉన్నతాధికారులకు అందజేస్తామని ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి తెలిపారు.

# బార్ సిండికేట్ దందాపై స్పందించే జిల్లా అధికారి లేరా..?



**ప్రజాపక్షం/కారేపల్లిః** సింగరేణి మండలంలో బార్ సిండికేట్‌పై గత పది రోజులనుండి ప్రజాపక్షం దినపత్రికలో వరుస కథనాలు వస్తున్నా సింగరేణి మండలంలో ఉన్న ఎక్సైజ్ అధికారులు గాని పోలీస్‌శాఖ అధికారులు స్పందింకపోవడం దారుణం. ఎందుకంటే సింగరేణి మండలంలో అధికంగా వైన్స్ వాడి ప్రజలు, పేదవారు వారు ప్రతిరోజు తప్పనిసరిగా వైన్స్ తీసుకుంటూరు. ఇదే అదునుగా భావించిన బార్‌సిండికేట్ ప్రతి బాటిల్ మీద అధికంగా రూ.30లు వసూలు చేస్తున్నారు. దీనిపై మండల ప్రజలు వాట్సాప్ గ్రూపుల్లో ప్రతిరోజు సెండ్ చేస్తూనే ఉన్నారు. అయినా కూడా అధికారులు పట్టించుకోకపోవడంతో మండల ప్రజలు అధికారులకు వారికి ముడుపులు అందాయి. కాబట్టి వారు స్పందించడం లేదు అని కాబట్టి నేరుగా మండల ప్రజలు రంగంలోకి దిగి బార్ సిండికేట్‌పై ప్రజాక్షేత్రంలోనే పోరాటం చేస్తామని దీనిపై త్వరలోనే కార్యాచరణ ప్రకటిస్తామని ప్రకటించారు. రెండు, మూడు రోజుల్లో అధికారులు స్పందించి ఎంఆర్‌పి రేటుకు బాటిల్ అమ్మాలని సూచించాలని కోరారు. లేకపోతే ఈ సమస్యపై ఎంతదూరమైన పోరాటం చేస్తామని సింగరేణి మండల ప్రజలు హెచ్చరించారు.

# భాగ్యనగర్‌తండాలో ఎక్కడ సమస్యలు అక్కడే..



**ప్రజాపక్షం/కారేపల్లిః** భాగ్యనగర్‌తండా గ్రామపంచాయతీలో రోజురోజుకి సమస్యలు పుట్టగా మారిపోయింది. భాగ్యనగర్‌తండా డిబి సెంటరర్ నందు పైప్ లైన్ లీకేజీతో ఆ వాడ అంత బురదమయం అయింది. గతంలో స్థానిక పంచాయతీ కార్యదర్శికి పలుమార్లు గ్రామస్థులు విన్నవించినా పట్టించుకోకుండా తన ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నాడు. గ్రామస్థులు గ్రామంలో ఊరులో గల్లీలో సమస్యలు ఉంది అని చెప్పిన వారి మాటలు విని నిర్లక్ష్యపు సమాధానంతో జనాలను మభ్యపెడుతున్నాడు. గతంలో భాగ్యనగర్‌తండా గ్రామపంచాయతీ పారిశుధ్యంలో మొదటి స్థానంలో ఉన్న గ్రామాన్ని తను వచ్చిన తర్వాత గ్రామాభివృద్ధిని పట్టించుకోకుండా తను ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నాడు. ఇకనైనా పంచయాతీ కార్యదర్శి తీరుమార్చుకొని గ్రామంలో ఉన్న సమస్యలను పరిష్కరించి గ్రామస్థులకు సహకరించాలని కోరారు.

# సిపిఎస్ విధానం రద్దు చేయాలి



**ప్రజాపక్షం/ బోనకల్ :** కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన సిపిఎస్ విధానం రద్దు చేసి పాత పద్ధతిలోనే పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి డిమాండ్ చేశారు. గురువారం బోనకల్ మండలంలోని జానకిపురం, రావినూతల, బోనకల్ ఉన్నత పాఠశాలలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిపిఎస విధానం రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రతి పాఠశాలకు స్కావెంజర్ను నియమించాలని, ప్రమోషన్ల అనంతరం ఖాళీగా ఉన్న పోస్టులకు కౌన్సిలింగ్ నిర్వహించి భర్తీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. అలాగే విద్యార్థులు ఇంగ్లీష్ మీడియం విద్యా విధానం ద్వారా ఇంగ్లీష్‌లో సంపూర్ణంగా మాట్లాడేందుకు కృషి చేయాలని, ఆ దిశగా అడుగులు వేసి విద్యార్థుల్లో చైతన్యం కల్పించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ప్రభుత్వ విద్యారంగంలో బలోపేతానికి ఉపాధ్యాయులతో పాటు సమాజం కూడా బాధ్యత వహించాలని, ఆ దిశగా ప్రజాప్రతినిధులు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# కృషి విజ్ఞాన కేంద్రానికి పురస్కారాలు



ప్రజాపక్షం/వైరా: అటారి జోన్10లో ఉండే నాలుగు రాష్ట్రాలైన ఆంధ్ర ప్రదేశ్, తమిళనాడు, తెలంగాణ, పాండిచ్చేరి రాష్ట్రాల్లో ఉండే 72 కృషి విజ్ఞాన కేంద్రాల వార్షిక సమీక్ష సమావేశం జాతీయ పొగాకు పరిశోధన కేంద్రం, రాజమండ్రి నందు జరిగాయి. ఈ వార్షిక సమీక్షా సమావేశంలోనాలుగు రాష్ట్రాల్లో ఉండే కృషి విజ్ఞాన కేంద్రాలుగత సంవత్సరం 2023–24లో చేసిన వివిధ కార్యక్రమాల గురించి చర్చించడం జరిగింది. చివరి రోజున ఈ నెల27న నాలుగు రాష్ట్రాల్లో ఉండే కృషి విజ్ఞాన కేంద్రాలు పనితీరు, రైతులకు అందించే సేవలకు గాను వివిధ పురస్కారాలు ఇవ్వడం జరిగింది. ఈ నేపద్యంలో కృషి విజ్ఞాన కేంద్రం, వైరా చేసిన పనితీరు తెలంగాణ రాష్ట్రంలో ఇచ్చిన ర్యాంకింగ్స్‌లో మొదటి స్థానం రావడం జరిగింది. కృషి విజ్ఞాన కేంంద్రం వైరాకు నాలుగు అవార్డులు ముఖ్యంగా ఆదాయ ఉత్పత్తిలో, రైతుల డేటాబేస్‌లో , రైతులకు ఎప్పటికప్పుడు వివిధ మాద్యమాల ద్వారా వాతావరణం, సస్యరక్షణ, నూతన సాంకేతిక, వివిధ యాజమాన్య పద్ధతుల గురించి సందేశాలు పంపినందుకు గాను జిల్లాలో నేరుగా వరివిత్తే పద్ధతి గురించి అవగాహన కల్పిస్తూ అధిక విస్తీర్ణంలోరైతుల సాగు చేసేలాల తోడ్పడుతున్నందుకు గాను అటారి జోన్10 డైరెక్టర్, డాక్టర్ షేక్.ఎన్.మీరా, జాతీయ నూనె గింజల సంస్థ డైరెక్టర్, డాక్టర్ ఆర్‌కె.మాతూర్ చేతుల మీఉగా కృషి విజ్ఞాన కేంద్రం వైరా ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ రవికుమార్ పురస్కారాలు తీసుకోవడం జరిగింది. ఈ నేపద్యంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి రఘునందన్‌రావుకి, డైరెక్టర్ ఆఫ్ ఎక్సెన్షన్ సుధారాణికి, విశ్వవిద్యాలయం ఉన్నత అధికారులకి, మధ్య తెలంగాణ మండలి అసోసియేట్ డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ డాక్టర్ ఆర్.ఉమారెడ్డికి, జిల్లా వ్యవసాయ, అనుబంధ శాఖలకు, జిల్లాలో ఉండే రైతులకి, మీడియా మిత్రులకు, కృషి విజ్ఞాన కేంద్రం వైరా సిబ్బందికి అందించిన తోడ్పాటు, సహకారానికి కెవికె వైరా ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ కె.రవికుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

# రీసర్క్యులేటరీ ఆక్వాకల్చర్ సిస్టమ్స్‌పై నైపుణ్య శిక్షణ



ప్రజాపక్షం/కూసుమంచి : మత్స్య పరిశోధన స్థానం, పాలేరు, పి.వి నరసింహారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయము హైదరాబాదు వారి ఆధ్వర్యంలో, భారతీయ వ్యవసాయ, పరిశోధన మండలి షెడ్యూల్ కులాల ఉప ప్రణాళిక, వ్యవసాయ మరియు రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వము న్యూఢిల్లీ వారి ఆర్థిక సహకారంతో, తెలంగాణ మత్స్య కారులకు మంజూరు అయిన 5 ప్రోగ్రామ్ లలో 3 వది రీ సర్క్యులేటరీ ఆక్వాకల్చర్ సిస్టమ్స్అధునాతన సాంకేతిక పరిజ్ఞానం" అను అంశంపై 3 రోజుల నైపుణ్య అభివృద్ధి శిక్షణా కార్యక్రమం మొదటి రోజు విజయవంతంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో ఖమ్మం మరియు సూర్యాపేట జిల్లాల నుంచి 25 మంది మత్స్య కారులు హాజరైనారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన కుసుమంచి ఎంపీడీవో బి.వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ, మత్స్య పరిశోధన స్థానం వారు కల్పిస్తున్న ఈ శిక్షణ కార్యక్రమాన్ని తెలంగాణ షెడ్యూల్డ్ కులాల రైతులందరూ సద్వినియోగపరుచుకుని భవిష్యత్తులో మన తెలంగాణ రాష్ట్రాన్ని ఆక్వా హబ్ కేంద్రంగా తీర్చిదిద్దడంలో సహకరించగలరని తెలిపారు. డాక్టర్ ఎం. శ్యామ్ ప్రసాద్, సీనియర్ శాస్త్రవేత్త మరియు హెడ్ మాట్లాడుతూ, 'రీ సర్క్యులేటరీ ఆక్వా కల్చర్ సిస్టమ్ అధునాతన సాంకేతిక పరిజ్ఞానం అను అంశంపై జరుగుతున్న ఈ శిక్షణ కార్యక్రమాన్ని మన తెలంగాణ మత్స్యకారులందరూ సద్వినియోగపరుచుకోగలరని కోరారు. డాక్టర్ జి.గణేష్ మత్స్య శాస్త్రవేత్త, కె వి కె మామునూరు, వరంగల్ జిల్లా నుండి హాజరై మాట్లాడుతూ రీసెర్క్యులేటరీ ఆక్వాకల్చర్ సిస్టమ్ యొక్క భవిష్యత్తు ప్రాముఖ్యత, లాభ నష్టాలు, మేలైన యాజమాన్య పద్ధతుల గురించి క్లుప్తంగా వివరించారు. అదేవిధంగా ఈ మూడు రోజుల కార్యక్రమాన్ని తెలంగాణ మత్స్య రైతులు అవగాహన పరుచుకుని తమ చేపల పెంపకంలో మంచి విజయాలు సాధించాలని కోరారు. బి.రవీందర్ మత్స్య శాస్త్రవేత్త మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మరియు భారతదేశంలో చేపల ఉత్పత్తి యొక్క ప్రస్తుత స్థితిగతుల గురించి మరియు రీసర్క్యులేటరీ ఆక్వా కల్చర్ సిస్టమ్స్ యొక్క ప్రజెంట్ స్టేటస్ ను గురించి షెడ్యూల్డ్ కులాల మత్స రైతులకు సంక్షిప్తంగా వివరించారు.

# ఆరోగ్య కేంద్రాలను అప్‌గ్రేడ్ చేయాలి



ప్రజాపక్షం/వైరా: మండలాల ఆరోగ్య కేంద్రాలు అప్‌గ్రేడ్ చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి మద్దోజు శ్రావణ్‌కుమార్ అన్నారు. స్థానిక వైరా సిపిఐ కార్యాలయం నందు బూక్యా సాయికుమార్ అధ్యక్షతన వైరా నియోజకవర్గస్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిధిగా జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి మద్దోజు శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ నియోజక వర్గ వ్యాప్తంగా ఉన్న మండల కేంద్రాల్లో 30 పడకల ఆసుపత్రులను మెరుగైన సేవలు అందించాలని, గ్రామాల్లో ప్రస్తుతం వర్షాకాలం మొదలైన దున యుద్ధప్రాతిపదికన గ్రామాల్లో ఉన్నటువంటి వ్యాధులపై సమీక్షనిర్వహించి క్యాంపులు నిర్వహించాలని అన్నారు. వైరాలో వంద పడక గదుల ఆసుపత్రి ఏర్పాటు చేసి పేద ప్రజలకు అందుబాటులో ఉంచాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రామారావు, ఆకాష్, సురేష్, నరేందర్, మహేష్, పల్లవి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రైతు మెడలో బంగారు గొలుసు, ఉంగరం చోరీ



ప్రజాపక్షం/తిరుమలాయపాలెం : ఇళ్లల్లో దారి దోపిడి బ్యాంకుల దోపిడీ చూసాం కానీ పంట పొలాల్లోకి వచ్చి కత్తులతో బెదిరించి రైతు మెడలో ఉన్న బంగారు ఆభరణాలను ఎత్తుకు వెళ్ళిన సంఘటన చోటు చేసుకుంది. బాధితుడు తెలిపిన వివరాలు ప్రకారం తిరుమలాయపాలెం గ్రామానికి చెందిన కొండబాల బాబురావు తనకున్న పొలంలో పామాయిల్ మొక్కలను నాటి వాటికి నీరు అందించేందుకు వెళ్లి తిరిగి వస్తుండగా పామాయిల్ తోట ముందు ఇద్దరు అగాంతకులు మాస్కులు ధరించి చేతులకు బ్లౌజులు వేసుకొని కత్తులతో బెదిరించి ఆయన మెడలో ఉన్న రెండున్నర తులాల బంగారు గొలుసు చేతి వేలుకున్న ఉంగరం మొత్తం మూడు తులాల బంగారాన్ని ఎత్తుకు వెళ్లి సెల్ ఫోన్ ను చెట్ల పొదల్లో విచిరి పారిపోయారు. బాధితుడు కొండబాల బాబురావు కుటుంబ సభ్యులకు సమాచారం అందించగా వెంటనే కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం ఇవ్వటంతో స్థానిక ఎస్సై గిరిధర్ రెడ్డి సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొని దోపిడి వివరాలను బాధితుని అడిగి తెలుసుకున్నారు. బాధితుడు ద్వారా ఫిర్యాదు తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. త్వరలోనే నిందితులను గుర్తిస్తామని రైతులైన వ్యాపారులైన మహిళలు అయిన విలువైన బంగారు ఆభరణాలు ధరించి తిరగరాదని అపరిచిత వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు.

# శిక్షణ కేంద్రం పరిశీలన



ప్రజాపక్షం/కల్లూరు: కల్లూరు లోని గురుకుల కళాశాలలో అంగన్‌వాడి కేంద్ర టీచర్లకు గత వారం రోజులుగా జరుగుతున్న శిక్షణను రాష్ట్ర శిక్షకులు భావన పరిశీలించారు. పూర్వ ప్రాథమిక విద్య శిక్షణలో భాగంగా అంగన్‌వాడీ కేంద్ర టీచర్లకు విద్య, ఆరోగ్యం, కండరాల అభివృద్ధి, కిషోర్ బాలికలకు అవగాహన ఆటపాటలు, గురించి నేర్పించడం ఈ శిక్షణలో గత వారం రోజులుగా జరుగుతున్న శిక్షణను రాష్ట్ర పరిశీలకులు ఎన్జీవో ఫెసిలిటేటర్ పావన గురువారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు శిక్షకులు సుజాత, సిడిపిఓ మెహ్రూన్నీసా బేగం, ఏసిడిపిఓ మహబూబి అలీ, పర్యవేక్షకులు మహాలక్ష్మి, విజయలక్ష్మి, భవాని, మధులత , అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# అన్నదానం ప్రారంభం



ప్రజాపక్షం/కల్లూరు: కల్లూరులోని గురువారం శ్రీ షిరిడి సాయి రామ ధ్యాన మందిరంలో రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు అంకిరెడ్డి సుధీర్ రెడ్డి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మికంగా ప్రతి ఒక్కరూ అభివృద్ధి పొందుతూ ప్రశాంతంగా జీవిస్తూ ఉండాలని దేవుని అడుగుజాడల్లో నడుస్తూ ఉండాలని ప్రజలను కోరారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కమిటీ సభ్యులు గౌరవ సూచికంగా శాలువాలతో సత్కరించారు. అనంతరం బాబా మెమొంటోను బహుకరించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కొప్పురపు బలరాం, బాలాజీ ,శ్రీనివాస్, హరి, మురళి ,అర్చకులు మధుసూదన శర్మ భక్తులు పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ చైర్మన్ పాఠశాలల పరిశీలన



ప్రజాపక్షం/కల్లూరు: కల్లూరులోని బాలికోన్నత పాఠశాలను గురువారం సందర్శించి పరిశీలించారు. పాఠశాలలోని మన ఊరు మనబడి పనులు జరిగిన తీరును అభివృద్ధిని మౌలిక వసతులుపై జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పాఠశాలలో రన్నింగ్ వాటర్, మరుగుదొడ్ల నిర్వహణ పారిశుధ్యం ప్రాథమిక ప్రాథమికోన్నత జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మన ఊరు మనబడి ప్రగతిపై మండల విద్యాశాఖ అధికారి దామోదర్ ప్రసాద్ ను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించడంలో నిర్లక్ష్యం చేయవద్దని పేర్కొన్నారు. పనులు పెండింగ్ లేకుండా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పొదిల పద్మ, ఎంపీపీ రఘు, జెడ్పిటిసి అజయ్ కుమార్ ,ప్రముఖులు రఘు లతోపాటు ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు. సమస్యలపై వినతి పత్రం అందజేశారు.

# పంట వేయని భూముల్లో సర్వే



ప్రజాపక్షం/కల్లూరు: కల్లూరు మండల పరిధిలోని పంటలు వేయని భూములలో గత వారం రోజుల నుంచి వ్యవసాయ శాఖ, పంచాయతీరాజ్ శాఖ లు ఆధ్వర్యంలో మండల పరిధిలోని పలు గ్రామాలలో గతంలో పంటలు లేని భూములు, వర్షాభావ పరిస్థితులలో పంటలు సాగు చేయని భూములు, ఇళ్ల స్థలాలు, పెరడు భూములు, గుట్టలు, చెరువులు, కుంటలు, సర్వే నెంబర్లను బట్టి మండల పరిధిలోని 31 గ్రామపంచాయతీలలో 22 వేల మండల భూమి ఆయకట్టు పరిధిలో సర్వేలను నిర్వహిస్తున్నట్లు వ్యవసాయ శాఖ అధికారిని రూప తెలిపారు. రైతు వేదిక ల పరిధిలో పెద్ద కోరుకొండి, చిన్న కోరుకొండి, రఘునాథ్ గూడెం, బత్తులపల్లి, కొర్లగూడెం, విశ్వనాథపురం, కల్లూరు తదితర క్లస్టర్ లలో గత వారం రోజుల నుంచి పంటలు వేయని సాగు చేయని పొలాలలో చేలల్లో వ్యవసాయ విస్తరణ అధికారుల తో సర్వేలు నిర్వహిస్తున్నట్లు ఏఓ తెలిపారు. ఈ సర్వేలను వారం రోజుల్లో పూర్తి చేసి ఉన్నతాధికారులకు నివేదిక అందించనున్నట్లు ఏవో తెలిపారు. ఈ సర్వేను గురువారం జిల్లా వ్యవసాయ అధికారిని విజయలక్ష్మి ఏ డి ఏ నరసింహారావు లు పరిశీలించారు. త్వరితగతిన ఈ సర్వేలను పూర్తి చేయాలని ఉన్నతాధికారులు ఆదేశించారు. ఇప్పటికే ఈ సర్వే 30% మండలంలోపూర్తయినట్లు ఏవో తెలిపారు.

# వరద సహాయం ప్రజల్లో మనోధైర్యాన్ని నింపాలి

**- ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క**



**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** గోదావరి వరదల సమయంలో చేసే సహాయం వరద బాధితుల్లో మనోధైర్యాన్ని నింపాలని ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. గురువారం గోదావరి వరదలపై ఐడిఓసి కార్యాలయంలో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. వ్యవసాయశాఖ మంత్రి తమ్మల నాగేశ్వరరావు, జిల్లా ఇంచార్జ్, రోడ్లు భవనాల శాఖామంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పంచాయితీరాజ్, సమాచార శాఖా మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డితో కలిసి హాజరైన భట్టి మాట్లాడుతూ వరదల సమయంలో ఏ ఒక్కరికి ప్రాణహాని జరగరాదని ఆదేశించారు. వరదల పట్ల జిల్లా అధికారులందరికీ పూర్తి అవగాహన ఉండాలని, సమన్వయంతో ముందుకు సాగుతూ యాక్షన్ ప్లాన్ తయారు చేసుకోవాలని చెప్పారు. వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలు ముందస్తుగానే వరద శిబిరాలకు తరలించాలని, గజీతగాళ్లను, లాంచీలను సిద్ధం చేసుకోవాలని, అవసరమైన బఫర్ స్టాక్‌ను ఎప్పటికప్పుడు తనిఖీ చేసుకోవాలని, ప్రజలకు కావాల్సిన సౌకర్యాలు అందించటంలో అధికారులు శ్రద్ధ వహించాలని ఆదేశించారు. అనంతరం కోమటిరెడ్డి మాట్లాడుతూ వరదల సమయంలో సీజనల్ వ్యాధులు ప్రభలకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, గ్రామ ప్రత్యేకాధికారులు వరదలపై ప్రజలను అప్రమత్తం చేస్తూ లోతట్టు ప్రాంతాల వారిని తరలించేందుకు కృషి చేయాలన్నారు. మంత్రి తుమ్మల మాట్లాడుతూ రామాలయ పరిసరాల్లో వరదనీరు చేరకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ఇప్పటి నుండే హై కెపాసిటి గల మోటార్లను సిద్ధం చేసుకోవాలని, వరదల సమయంలో ప్రజలకు మేలుజరిగేలా సత్వర నిర్ణయాలు తీసుకోవాలని, పోలీస్ శాఖ అప్రమత్తంగా ఉంటూ వరదల్లో చిక్కుకున్న వారిని రక్షించడంతో పాటు ఆహార పదార్థాలు చేరవేయాలన్నారు. అనంతరం పొంగులేటి మాట్లాడుతూ ఏదైనా విపత్తు సంభవించినప్పుడు తీసుకునే నిర్ణయాలు తమ శక్తి సామర్థ్యాలను బయటకు తీస్తుందని, వరదల సమయంలో ప్రజలు కూడా ఇళ్లలోకి నీరు చేరేంత వరకు ఎదురు చూడకుండా ముందస్తుగా వరదశిబిరాలకు వెళ్లాలని చెప్పారు. అధికారయంత్రాంగం అంతా అప్రమత్తంగా ఉంటూ వరదలను సమర్థవంతంగా ఎదుర్కోవాలని సూచించారు. ముందుగా జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ వరదల వల్ల సంభవించే నష్టం, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, తలెత్తే ఇబ్బందులను మంత్రులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌ఏలు కూనంనేని సాంబశివరావు, డా. తెల్లం వెంకట్రావు, కోరం కనకయ్య, రాందాస్ నాయక్, జారే ఆదినారాయణ, ఎంఎల్‌సి తీన్మార్ మల్లన్న, జెడ్పి చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, ఎస్‌పి రోహిత్‌రాజ్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, ఐటిడిఏపిఓ రాహుల్ తో పాటు పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వరదల పట్ల భయం వద్దు

**- నూతనకరకట్ట పనులు పరిశీలించిన మంత్రి పొంగులేటి**



**ప్రజాపక్షం/భద్రాచలం :** గోదావరి వరదల పట్ల ప్రజలు భయపడాల్సిన పని లేదని, అధికారుల సూచన మేరకు ముందస్తుగా వరద శిబిరాలకు చేరుకోవడం మంచిదని రాష్ట్ర సమాచార, పంచాయితీరాజ్ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. కూనవరం రోడ్‌లో నూతనంగా నిర్మిస్తున్న గోదావరి కరకట్ట పనులను ఆయన ఐటిడిఏ పిఓతో పాటు పలువురు అధికారులతో కలిసి తనిఖీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత పాలకులు వరద బాధితుల పట్ల చిన్నచూపుతో ఉన్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోనికి రాగానే గోదావరి మిగులు కరకట్ట పనులు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. అనంతరం రామాలయం సమీపంలోని స్లూయిస్‌ల వద్దకు చేరుకుని వాటిని పరిశీలించారు. ఇక్కడ నూతన స్లూయిస్‌లను ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు పంపాలని అధికారులను ఆదేశించారు. వరదనీరు లోనికి రాకుండా ఎప్పటికప్పుడు ఎత్తిపేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. వరద శరణార్థులను ఆదుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, ఎవరూ అధైర్య పడాల్సిన పనిలేదన్నారు. అధికారులంతా సమన్వయంతో, ఓపికగా విధులు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌ఏ డా.తెల్లం వెంకట్రావు, కోరం కనకయ్య, మాజీ ఎంఎల్‌సి బాలసాని లక్ష్మీనారాయణ, ఇరిగేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ రాష్ట్ర సమావేశాలకు ముస్తాబవుతున్న ఖమ్మం



**ప్రజాపక్షం/ ఖమ్మం :** సిపిఐ రాష్ట్ర మహా సభలను పురస్కరించుకుని ఖమ్మం నగరాన్ని సిపిఐ జెండాలు, తోరణాలతో అందంగా అలంకరిస్తున్నారు. నాయకులకు స్వాగతం చెబుతూ ప్రత్యేకంగా ఫ్లెక్సీలను ఏర్పాటు చేస్తున్నారు. బైపాస్ రోడ్డు తదితర ప్రాంతాల్లో కూడళ్లను జెండాలతో అలంకరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మహ్మద్ సలాం, నాయకులు సాంబశివారెడ్డి, బోడా వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# జూలై నాలుగున ఖమ్మంలో సదస్సు

**న్యూడెమోక్రసీ సంయుక్త సమావేశం**



**ప్రజాపక్షం/ ఖమ్మం :** భూమి, భూక్తి, విముక్తి కోసం సాగిన పోరాట చరిత్రను వివరిస్తూ దొడ్డి కొమరయ్య 78వ వర్థంతి సభ సందర్భంగా జూలై నాల్గున ఖమ్మంలో సదస్సు నిర్వహిస్తున్నట్లు న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు తెలిపారు. టిఎన్‌జీవోస్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన సమావేశంలో మరో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ నేత గోవర్ధన్ తో కలిసి మీడియా సమావేశంలో పాల్గొన్నారు. దేశంలో పెరిగిన పేదరికం, నిరుద్యోగం, అవినీతి నేపథ్యంలో వీటికి వ్యతిరేకంగా పోరాడేందుకు కమ్యూనిస్టులు ఐక్యం కావాల్సి ఉందని వారు తెలిపారు. ఈ నేపథ్యంలోనే రెండుగా చీలిన న్యూడెమోక్రసీ సంయుక్త సమావేశాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఈ మీడియా సమావేశంలో గౌని ఐలయ్య, నాగన్న, ఎం. శ్రీనివాస్, డేవిడ్ కుమార్, తుపాకుల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ చైతన్య ర్యాలీ



**ప్రజాపక్షం/కూసుమంచి:** మండల కేంద్రంలో అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా గురువారం నాడు కూసుమంచి పోలీసుల ఆధ్వర్యంలో ర్యాలీ యువకులను చైతన్యం పరిచే విధంగా చైతన్య ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కూసుమంచి ఇన్చార్జ్ ఎస్సై శ్రీకాంత్ మాట్లాడుతూ యువతి యువకులు ఇటీవల కాలంలో మాదకద్రవ్యాలు సేవించి మత్తు పానీయాలకు బానిసలై తమ విలువైన జీవితాలను ఆగం చేసుకుంటున్నారని ఈరోజు అనగా జూన్ 27 అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని గుర్తు చేశారు .యువకులు గంజాయి ఫాన్పరాగ్ మత్తు పానీయాలను వాడకూడదని అవి నిషేధితమైన పదార్థాలని వాటిని ఎవరు వాడిన దొరికిన చట్టపరమైనటువంటి చర్యలు తీసుకుంటామని యువతీ యువకులు ఎవరు మాదకద్రవ్యాలను ప్రోత్సహించడం గాని సేవించడం కానీ చేయకూడదని యువతకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ఏఎస్ ఐ రామలింగారెడ్డి హెడ్ కానిస్టేబుల్స్ వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, పిసి కిషోర్, హోంగార్డు రమేష్ తోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు పెండ్ర అంజయ్య, వియర్ కళాశాల సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# విష జ్వరాలతో.. మంచం పట్టిన జల్లేపల్లి..!

**-ప్రతి ఇంట్లో విష జ్వరాలు**
**-కంటికి కనిపించని వైద్య అధికారులు**
**-అప్పులు చేసి ప్రైవేటు వైద్యశాలను ఆశ్రయిస్తున్న బాధితులు**
**-స్పెషల్ అధికారుల పాలనలో దయనీయ స్థితిలో గ్రామ పంచాయతీలు**

**ప్రజాపక్షం/తిరుమలాయపాలెం :** విష జ్వరాలతో జల్లేపల్లి గ్రామం వణికి పోతుంది. గ్రామంలో మంచినీరు తాగాలన్న భయపడుతున్నారు. గ్రామంలో ప్రతి ఇంటికో జ్వర పీడితుడు ఉన్నాడు ఇంత దయనీస్థితిలో ప్రజలు ఉంటే గ్రామంలో వైద్య శిబిరాలు పెట్టి ప్రజల ప్రాణాలకు రక్షణ ఇవ్వాల్సిన వైద్యాధికారులు కంటికి కనిపించట్లేదు సుమారు 15 రోజుల నుండి ఊరు ఊరంతా జ్వరంతో బాధపడుతుంటే పొరుగురు వారు జల్లేపల్లి గ్రామానికి రావాలంటే వణికిపోతున్నారు. లక్షల రూపాయలు అప్పు చేసి ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లి బాధితులు వైద్య పరీక్షలు చేయించుకుంటున్నారు. తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వంలో వైద్య సేవలు కోసం కోట్ల రూపాయలు ప్రభుత్వం ఖర్చు చేస్తుంటే లక్షల రూపాయలు వేతనాలు తీసుకుంటూ వైద్యాధికారులు ప్రజలను పట్టించుకోవడం శోచనీయం గ్రామంలో సర్పంచ్ పదవి కాలం ముగియటంతో ప్రత్యేక అధికారుల పర్యవేక్షణలో పంచాయతీ కార్యదర్శుల ఇష్టానుసారం విధులు నిర్వహించడం ద్వారా గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టకపోవడం దోమల నివారణకు మంచినీటి ట్యాంకులు పరిశుభ్రం చేయకపోవడం విష జ్వరాలకు కారణం అవుతున్నాయి.



ఇప్పటికే గ్రామంలో డెంగు కేసులు పదుల సంఖ్యలో నమోదు కావడం ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా స్థానిక మంత్రులు జోక్యం చేసుకొని గ్రామంలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ప్రజల ప్రాణాలు కాపాడాలని బాధితులు కోరుతున్నారు.







